తేనెపట్టు పట్టింది

బి. రవిప్రభాకరరావు

స్నానం చేస్తున్న బాబ్జీ కాకి రెట్ట వేయడంతో పైకి చూశాడు. వాడి 'దృష్టి అక్కడున్న ఒక తేనెపట్టుమీద పడింది. ఇదివరకెప్పుడూ అట్లా తేనెపట్టు పట్టడం వాడు చూడలేదు. వెంటనే "అమ్మా! తేనెపట్టు" అంటూ అరిచాడు.

వంటింట్లో హడావుడిగా ఉన్న జానికమ్మ "తేనెపట్టా? ఎక్కడా?" అంటూ దొడ్లోకి వచ్చింది. ముందు గదిలో షేవింగ్ చేసుకుంటున్న జగన్నాథం 'తేనెపట్టుట!' అనుకుంటూ తనుకూడా దొడ్లోకి నడిచాడు. మెడికల్ ఎంట్రెన్సుకి ప్రిపేరు అవుతున్న సుజాతకి మాత్రం తన ధ్యానలో ఈ సంగతి వినిపించలేదు.

ఇక దొడ్లో-జగన్నాథం, జానకమ్మ, పనిమనిషి ప్రభృతులు టాప్‌లెస్ బాత్‌రూమ్ మీదకు ఉన్న కొబ్బరిచెట్టు కొమ్మమీద పట్టిన తేనెపట్టు వైపు దీక్షగా చూస్తున్నారు.

"ఇప్పుడిప్పుడే పడుతున్నట్లుంది"అన్నాడు జగన్నాథం.

"అవును, చాలా చిన్నదిగా ఉంది." జానికమ్మ సమాధానం.

"ఇకనించి బాగా పెద్దదవుద్దమ్మాగారూ!" అంది పనిమనిషి.

బాబ్జీ స్నానం కానిచ్చి బయటకు వచ్చాడు. ఈలోగా నందులోంచి వచ్చిన బామ్మగారు "ఏమిటర్రా అలా అందరూ చెట్టుమీదకు చూస్తున్నారూ? వెధవది నా కేమో చూపు సరిగా అనడంలేదు. మట్లాడరేరా?" అన్నారు.

"ఏం లేదమ్మా, అదృష్టవశాత్తూ మన కొబ్బరిచెట్టుమీద తేనెపట్టొకటి పట్టింది. మన బాబ్జీ చెప్తేనూ చూస్తున్నాం." జగన్నాథం అన్నాడు.

"నిజంగానే? ఒరే, జగం, ఈ తేనెపట్టులోని తేనె జాగ్రత్తగా తీ"స నా కివ్వాలిరా. అటు బజారులో స్వచ్ఛమైన తేనె దొరకడం లేదు. ఇటు మందులేమో ప్రతిదీ తేనెతో వేసుకోవాలాయె." బామ్మగారు ముచ్చట పడ్డారు.

"అట్లాగే నమ్మా. ఇది చాలా చిన్నది. ఇంకా పెద్దది కావాలి. టైమ్ పడుతుంది. ఉండండి...ఇంకా షేవింగ్ పూర్తి కాలేదు. అవతల ఆఫీ"సుకి టైమ్ అవుతోంది" అంటూ ఇంట్లోకి దారి తీశాడు జగన్నాథం.

"అయ్యో, పప్పు ఈ పాటికి మడే ఉంటుంది. పనికానీ, ఎంత సేపు చూస్తావు?" పనిమనిషికో ఆజ్ఞ పారే"స వంటింటి వైపు వేగంగా దారి తీ"సింది జానికమ్మ.

×× ×× ××

"నమ స్తే, నమ స్తే జగన్నాథంగారూ."

"నమ స్తే, రండి రండి..." అప్పుడే టిఫిన్ కానిచ్చి ఆఫీసుకి బయలుదేరబోతున్న జగన్నాథం ఎదురింటి సుబ్బారావుగార్ని ఆహ్వానించాడు.

"బాబ్జీ, అంకుల్‌కి కాఫీ పట్రా."

"అటువంటివేమీ పెట్టుకోకండి. చూడండి. జగన్నాథంగారూ, ఇప్పుడే నా కో విషయం తెలి"సింది. మీ దొడ్లో తేనెపట్టు పట్టిందంటగా!"

"అవునండీ. రీ సెంట్‌గా పటినట్లుంది. ఇవాళే చూశాను."

"మీరేమీ అనుకోకపోతే చిన్న మాట. మా మి సె"సకి హెల్త్ సరీగ్గా ఉండటం లేదు. డాక్టర్ని కన్సల్టు చేస్తే రోజూ తేనెనీళ్ళు తాగమన్నాడు. బజార్లో సరైన హనీ దొరకడం లేదు. మీ తేనెపట్టు లోని తేనె కొంచెం మా కివ్వగలరా!"

"అరె. సారీ సుబ్బారావుగారూ, మా అమ్మ ఇప్పటికే ఆ తేనె కావాలంది. ఆమెకి పెద్ద వయసు కదా, మేమే ఎప్పుడూ బజార్లో కొంటుంటాం, మరేం అనుకోకండి."

"దానిదేముంది! ఆమెకు కావల"సినంతా తీసుకోగా మిగిలినదే ఇద్దురుగాని...మరి వెళ్ళొస్తాను."

"సరే. మీ కప్పుడే ఈ విషయం ఎలా తెలి"సందీ?"

"మీ పనిమనిషి మా పనమ్మాయితో అందిట"అంటూ సుబ్బారావు బయటకు అడుగులేశాడు.

రిస్టువాచీ 10-30 చూపిస్తుండగా కంగారుగా ఆఫీసుకి బయలుదేరాడు జగన్నాథం.

×× ×× ××

లోపలకు అడుగు పెడుతూ "జానికమ్మగారింకా బిజీగానే ఉన్నట్టున్నారు" కొంచెం గట్టిగా అన్నారు పక్కింటి లక్ష్మిగారు.

"బిజీ ఏం లేదు లేండి, ఆయనిప్పుడే ఆఫీ"సుకి వెళ్ళారు. కూర్చోండి." హాల్లోకి వస్తూ అన్నది జానికమ్మ.

కా సేపు ఫిలిప్పీన్సు ఎన్నికలు, శ్రీలంక ఎత్నిక్ ప్రాబ్లమూ, ఛార్లె"స శోభరాజు పరారీ వగైరాలు మట్లాడుకున్నాక, లక్ష్మిగారు- "మీ దొడ్లో తేనెపట్టు పట్టిందటగా, సుబ్బారావు గారబ్బాయి అన్నాడు" అన్నారు.

"అవును. చాలా చిన్నది. మేమూ ఇందాకే చూశాము."

"త్వరగానే పెద్ద దవుతుంది లేండి... మరేం లేదు. కొంచెం తేనె మకూ ఇస్తారా? ఈ మధ్య అసలైన తేనె చూ"స యుగాలైందనుకోండి."

"ఇవ్వడానికేముంది లక్ష్మిగారూ, మా అత్తగారప్పుడే ఆ తేనెమీద చాలా ఆశలు పెట్టుకున్నారు. ఎదురింటి సుబ్బారావుగా రప్పుడే ఆయన్ని తేనె కావాలని అడిగారు. అందులో ఎంత తేనె ఉంటుంది చెప్పండి?"



"నుబ్బారావుగా రడిగారూ? అయినా మికు తెలియనిదేముంది? ఆయన ఫీజు లేకపోతే పీచుకూడా తినే రకం. ఆయన మాటలు పట్టుకు కూర్చోకండి."

"చూద్దాంలెండి. ఇంకా చాలా రోజులు పడుతుందిట."

"మాట ఇ స్తే చాల్లెండి. ఇప్పటికే మన వీధిలో వాళ్ళు చాలామంది మిమ్మల్ని అడుగుదామనుకుంటున్నారు. వస్తానండీ..." అంటూ లేచారు లక్ష్మిగారు.

×× ×× ××

"ఇలెవెన్ అవర్సు...ఏ లేట్ ఆఫ్ ఒన్ అవర్. ఇలా లేటుగా వచ్చే వాళ్ళందరికీ అటెండెన్స్ ఇవ్వడంతో ఇదో ప్రాక్టీ ్స అయిపోయింది మీకు. టు డే ఐ మార్క్ ఏన్ ఏబ్సెంట్ టూయూ. ఇంతకూ ఇంత లేట్ ఎందుకైంది?"

"మా దొడ్లో ఒక తేనెపట్టు పట్టిందండీ. ఇరుగు పొరుగు వాళ్ళు ఈ సందర్భంగా రావడంతో

లేపైంది. సారీ సర్."

"తేనెపట్టా! రియల్లీ? ఇన్‌ఫాక్టు ఐ యామ్ ఇన్ ఏ గ్రేట్ నీడ్ ఆఫ్‌హనీ. అది తీశాక తేనె నా కివ్వండి. రిజిస్టర్లో నంతకం చే ిస త్వరగా పని చూడండి."

"థాంక్యూ సర్. తప్పక ఇస్తాను." నీళ్ళు నములుతూ చెప్పాడు జగన్నాథం.

ిసటు దగ్గరకు రాగానే కొలీగ్సంతా చుట్టుముట్టి, "బా ిస...బా ిస...నాకు ప్లీజ్". "కాదు నా కియ్యి", "నా క్కావాల్రా", "నువ్వుండవోయి...ప్లీజ్ జగన్నాథం" అంటూ గోల చేశారు ఒకళ్ళనొకళ్ళు తోసుకున్నారు. తిట్టుకున్నారు. ఇంచు మించు కలియబడటానికి కూడా ిసద్ధపడ్డారు. జగన్నాథానికి విషయం చూచాయగా అర్థమైంది.

"వాటీజ్ ది ిస? ఈజ్ ది ిస ఎ ఫిష్ మార్కెట్? గో టు యువర్ రెస్పెక్టివ్ ిసట్స్." గోలకి బయటకు వచ్చిన ఆఫీసర్ గర్జించాడు.

వెంటనే ఎవరి ిసట్లకు వాళ్ళు నర్దుకున్నారు.

వధువు కావలెను

31 సం. 175 సెం.మీ ఎత్తు గ్రాడ్యుయేట్ ఆర్యవైశ్య యువకునికి తగు ఆర్యవైశ్య/బ్రాహ్మణ వధువు కావలెను. అభివృద్ధి చెందిన గ్రామం స్వంతవూరు. బాక్స్ నెం. 102, Advt Dept. C/o. "ఆంధ్రప్రభ" వారపత్రిక, హైదరాబాదు-500 029.

కృశ్చేవ్ పెద్దరికం

రష్యన్ మాజీ అధినేత కృశ్చేవ్ తన భారతదేశ పర్యటనలో ఒక నూటు కుట్టించుకోవాలని కలకత్తాలో ఒక ప్రఖ్యాతమైన టైలర్ కంపెనీకి వెళ్ళాడు. వాళ్ళు అతని కొలతలు తీసుకొని "నూటుకి మూడున్నర మీటర్ల గుడ్డ కావాలి" అన్నారు. కృశ్చేవ్ ఆశ్చర్యపోయాడు. మళ్ళీ టైలరుమాస్టర్ని అడిగాడు. అతనూ ఆ మాటే చెప్పాడు—"మూడున్నర మీటర్లు సార్" అని. అంతే చాలునన్న మాట స్పష్టమయాక కృశ్చేవ్ మరింత ఆశ్చర్యపడిపోయి అన్నాడు—"మరి రష్యాలోనూ, ఇతర కమ్యూనిస్టు దేశాలలోనూ నాలుగున్నర మీటర్లకి తక్కువ ఉండదే నా నూటు." టైలర్ మాస్టరు ఆ మాటలు ఏమీ పట్టించుకోలేదు. "ఆ దేశాల్లో మీరు చాలా పెద్దవారు కదాండి" అని ఊరుకున్నాడు.

-బి. వి. రమణ

"బిహేవ్ యువర్ సెల్ఫ్" అంటూ లోపలకు వెళ్ళిపోయాడు ఆఫీసర్.

లంచ్ అవర్‌దాకా జగన్నాథాన్ని ఎవరూ పలకరించలేదు. కానీ, ప్రతివాళ్ళూ అటెండర్ గోవిందంతో "డియర్ జగన్నాథం. హనీ ఇంకెవ్వరికీ ప్రామి ిస చేయకు. నాకే ఇస్తావు కదూ" అంటూ ిస్లిప్పులు పంపించారు.

జగన్నాథానికి ఈ గోలతో తలంతా తేనెపట్టులా తయారయింది. వీళ్ళదాకా ఈ విషయం ఎలా వచ్చింది? అనే ఆలోచన తేనెటీగలా తలలో మెదలసాగింది.

లంచ్ అవర్‌లో ఆ న స్నెన్సు విడిపోయింది. కారేజీ విప్పి భోజనానికి ఉపక్రమించిన జగన్నాథం ఎదురుగా తన కారేజీకూడా విప్పుతూ "జగన్నాథం మన మధ్య ఉన్న స్నేహాన్ని పురస్కరించుకొని అయినా నాకు తేనె ఇవ్వాలిరా" అన్నాడు వెంకట్రావు.

వినుగ్గా "చూద్దాం కానీ, ఈ విషయం రాకెట్ ిస్పీడుతో మీ కెలా తెలి ిసంది?" అడిగాడు జగన్నాథం.

ఆశ్చర్యంగా చూస్తూ అన్నాడు వెంకట్రావు. "మన గోవిందం సంగతి నీకు తెలియని దేముంది? ఆఫీసర్ రూమ్‌లో ఏం జరిగినా క్షణాల్లో స్టాఫుకి అందిస్తాడు కదా!"

ఒకసారి గోవిందం గ్రా ిస్పంగు పవర్‌కి జోహార్లు అర్పించి చెయ్యి కడుక్కున్నాడు, అతని పవర్‌ని ఇదివరకెన్నడూ పట్టించుకోని జగన్నాథం. ఆ సాయంకాలం ఆఫీసు టైమ్ దాకా ఉంటే తనని బ్రతకనివ్వరని పర్మిషన్ తీసుకుని అరగంట ముందుగా ఇంటికి చేరాడు జగన్నాథం.

×× ×× ××

ఇంటి దగ్గర...

హాల్లోకి రాగానే అక్కడ కిటకిట లాడుతున్న జనాన్ని చూ ిస జగన్నాథానికి కళ్ళు తిరిగాయి. లేని ఓపిక తెచ్చుకుని "మహాప్రజలారా! మరేం అనుకోకండి. ఇప్పటికే మా తేనెని చాలామంది రిజర్వు చేసుకున్నారు. ఐ కాంట్ హెల్ప్ యూ. ప్లీజ్ గో ఎవే. దయచే ిస వెళ్ళిపోండి"అంటూ అరిచాడు. ఆ అరుపుని మన్నించి చాలామంది అసంతృప్తిగా వెనుదిరిగారు. తరవాత జానికమ్మ. "మన వీధివాళ్ళండీ! ఉదయం మీ రెళ్ళిన దగ్గరినుంచీ పీక్కుతింటున్నారు. సమాధానం చెప్పలేక చస్తున్నాను" అంటూ వాపోయింది.

"మా ఆఫీసులోనూ అంతే...పీక్కుతిన్నారు."

ఇంతలో దొడ్లోనుంచి బాబ్జీ ఆర్తనాదం వినిపించింది. గబగబా అక్కడికి చేరుకున్నారు జగన్నాథం, జానికమ్మా. కొబ్బరిచెట్టుకింద అక్కతో షటిల్ కాక్ ఆడుతున్న బాబ్జీని తేనెటీగ కుట్టిందట.

"కాక్ వెళ్ళ పట్టుకు తగిలింది డాడీ..." అన్నది సుజాత.

ఒక నిర్ణయానికి వచ్చిన వాడిలా అన్నాడు జగన్నాథం- "తేనెపట్టు తీయించేద్దామనుకుంటున్నాను జానకీ...రేపే."

చుట్టూ ఉన్న బామ్మగారు, జానికమ్మ, సుజాత, బాబ్జీ, పనిమనిషి ఆ మాటకు స్టన్ అయ్యారు. కొంచెం బాధకూడా పడ్డారు. స్వచ్ఛమైన తేనె పోతుందని గొణుగుతున్న బామ్మగార్ని, "లేదు లేమ్మా, ఈ ఒక్క రోజుకీ ఎంత హైరానా అయిందో చూశావు కదా? నీకు మాంచి తేనె నా ఏజెన్సీ ఫ్రెండ్ దగ్గరినుంచీ తెప్పిస్తానులే...బాధపడకు" అంటూ ఊరడించాడు జగన్నాథం.

ఆ మరునాడే పనిమనిషి మొగుడు పట్టు పట్టిన మట్టను కొట్టే ిస ఇంటికి పట్టుకెళ్ళిపోయాడు.

ఆఫీసర్‌గారి కోసం బజార్లో కొన్న ఒక తేనె ిససా లోని తేనె ఇంట్లోని మగూ లు ిససాలో పో ిస ఆయనింటికి పట్టుకెళ్ళాడు జగన్నాథం.

"వెరీగుడ్! ఇంకోసారి ఎప్పుడేనా పడితే నాకు తప్పక చెప్పండి."

"అట్లాగే సార్. తప్పకుండా" అంటూ రిలీఫ్‌గా ఇంటికి దారి తీశాడు.

తరువాతి రోజు ఉదయం స్నానం చేస్తున్న బాబ్జీ మళ్ళీ కాకి రెట్ట మీద పడటంతో పైకి చూ ిస గట్టిగా అరిచాడు. "అమ్మా! తేనెపట్టు మళ్ళీ పట్టింది."

★

తెలుగునవలారంగంలో మొట్టమొదటగా మల్లాది నవల "మిస్టర్-వి" విడుదల ప్రత్యేక రేడియో కార్యక్రమం తం.6.రి6 సమయం వివిధభారతిలో వినండి!

ఇలా! భాలో "పజిల్"

అధిక సంతానాన్ని అరికట్టాలంటే ఏం చెయ్యాలి?

(ఈ ప్రశ్నకు సమాధానం తెలియకపోతే మిమ్మల్నెవరూ కోప్పడరు.)

అయినా తగిన సమాధానం కోసం ఆలోచించండి. లేదా ఆఖరి లైన్ లో చూడండి!

తెలుగు వారి అభిమాన రచయిత

మల్లాది వెంకట కృష్ణమూర్తి నవల

మిస్టర్ 'వి' —పెల:రూ.30/-

జూలై 1న విడుదలయింది!

—అతని పేరు తెలియదు, రూపం తెలియదు, అడ్రస్ తెలియదు, అతని గురించి ఏమీ తెలియదు. తెలిసిందల్లా కట్నం కోసం అమాయక ఆడపడుచులని పెళ్ళి చేసుకొని, ఆ డబ్బుతో పారిపోవడం. పోలీస్ స్పెషల్ బ్రాంచి అతనికి "మిస్టర్-వి"అనే మద్దు పేరుపెట్టింది. "మిస్టర్-వి"ని పెరికి పట్టుకోవాలని నిర్ణయించుకున్న 'దీపిక' సాహసమే ఈ నవల!

* అడ్వాన్సుతో పాటు నేడే మీ ఆర్డరు పంపండి!

శ్రీమహాలక్ష్మీ బుక్ ఎంటర్‌ప్రైజెస్

మ్యూజియం రోడ్, విజయవాడ-2, ఫోన్ 63322

సమాధానం: "ఇంకా ఇంకా ఇంకా"